# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు స్వాన్ ప్రతిభ పురస్కార్ కృషి చేస్తుంది

**నల్గొండ ప్రజా స్వేచ్ఛ ఆగస్టు 16:**
నార్కెట్పల్లి, ఆగస్టు 16: నార్కెట్పల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు స్వాన్ (స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కెట్పల్లి) కృషి చేస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపకులు మామిళ్ల సత్తిరెడ్డి పేర్కొన్నారు. 2024 సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంస్థ తరపున ఏర్పాటుచేసిన సన్మాన సభలో ప్రథమ స్థానంలో నిలిచిన ఫిర్దోస్ కౌసర్ కి 10 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి 2వ స్థానంలో నిలిచిన ముగ్గురు సిద్ధార్థ్, సింధుజ, ఇంద్రజ లకు 2000 చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి షీల్డులు అందజేశారు. అదేవిధంగా ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులలో ఉత్తమ అటెండెన్స్, స్టేజ్ పెర్ఫార్మెన్స్, డాన్స్ తదితర అంశాలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేదలైన విద్యార్థులకు అన్ని రకాలైన వసతులను సమకూర్చేందుకు ప్రయత్నం చేస్తూ, వారు క్రమశిక్షణతో చదువుకునేందుకు తోడ్పడుతూ, ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సంస్థ ప్రతినిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు




స్వేచ్ఛగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం పిల్లలకు డాన్స్ మాస్టర్ ని ఏర్పాటు చేసినట్లయితే అతనికి జీతం తనే చెల్లిస్తానని, అదేవిధంగా టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతుల సమయంలో స్నాక్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావిస్తున్నానని వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాములు మాట్లాడుతూ వసతుల లేమి తో బాధపడుతున్న పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్న స్వాన్ సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల మిగతా విద్యార్థులు స్ఫూర్తి పొందే అవకాశం ఉందని ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ బడులలో వసతులు సరిగా ఉండవనే కారణంతో ప్రజలు తమ శక్తికి మించి ఖర్చు చేస్తూ ప్రైవేటు బడులను ఆశ్రయిస్తున్నారని మన పాఠశాలలో ఈ సంవత్సరం మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రజలను భాగస్వాములను చేసే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలో ఇంటికి 100 – బడికి చందా అనే కార్యక్రమంతో ముందుకు వెళ్లి వచ్చిన చందాలతో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. బడిలో ఉన్న పరిస్థితులను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి ప్రహరీ గోడ ఎత్తు పెంచేందుకు10 లక్షల రూపాయలు కేటాయించిన కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, ఊరి ప్రజల సహకారంతో ప్రభుత్వ బడిని కాపాడుకొని విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ బడిని గ్రామ ప్రజలందరూ తమ అందరి ఆస్తిగా భావించి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్వాన్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉచిత బస్సు ప్రయాణం పట్ల కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు



**ప్రజా స్వేచ్ఛ ఆగస్టు 16:**
మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల అనుచితంగా మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ బస్ లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్ లు చేయండి అంటూ అత్యంత ఆవహేళన గా మాట్లాడారు. తెలంగాణ మహిళల పట్ల ఇంత అవమాన కరంగా మాట్లాడి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ ఈ రోజు అన్ని మండల, నియోజక వర్గ, జిల్లా కేంద్రాలలో దిష్టి బొమ్మల దగ్ధం, నిరసన కార్యక్రమాలు చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి గారు పిలుపునిస్తుంది.. ఈ నిరసన కార్యక్రమాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలి . చల్లా నర్సింహా రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చైర్మన్ తెలంగాణ అర్బన్ ఫైనాన్సు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్

# సైదాబాద్ లో ఘనంగా సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వర్ధంతి వేడుకలు

- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి అగస్ట్ 16:**
జీహెచ్ఎం సి ఫ్లొర్ లీడర్ గా, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ గా స్వర్గీయ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప మహోన్నత నాయకుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి కొనియాడారు. అయన వర్ధంతిని పురష్కరించుకుని శుక్రవారం సైదాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు హాజరై అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణల తారెడ్డి, సునీల్ రెడ్డి, సంగీతారెడ్డి, అల్లి శ్రవణ్ కుమార్, రవిశంకర్.సుదర్శన్ రెడ్డి.యాదగిరి గౌడ్. .డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్, , పరమేశ్ ముదిరాజ్, వెంకటేశ్, రాచకొండ రమేశ్, శంకర్, మధు శ్రీరాం ..శ్రీ లత తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఎంపీఎస్ఓ వనిత



**ఎల్బీనగర్ ఆగస్టు ప్రజా స్వేచ్ఛ**
హైదరాబాద్ జిల్లా బహుదూర్ పుర మండలంలో మండల ప్లానింగ్ స్టాటస్టికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించే ఏ. వనిత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి శాఖ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ప్రశంసా పత్రం ను అందుకున్నారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల ఎంతో సంతోషాన్నిచ్చిందని, అదేవిధంగా పని పట్ల మరింత బాధ్యత పెరిగింది అన్నారు. అవార్డు రావడానికి సహకరించిన హైదరాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డాక్టర్ సురేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ మంత్రి కేటీఆర్ మహిళ సమాజానికి క్షమాపణలు చెప్పాలి


- తెలంగాణ మహిళల పైన చేసిన అనుచిత వాఖ్యలను వెంటనే ఉపసమరించుకొని
-.మహిళ సమాజనికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది

**ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్**
హైదరాబాద్ కర్మన్ ఘాట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి గారు, మహిళలతో కలసి.... కేటీఆర్ గారి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయానంతో,... ప్రజలలో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక, మతిస్థిమితం కోల్పోయి, తెలంగాణ మహిళ సమాజ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారు, కేటీఆర్ గారు ఒక ప్రధానమైన ప్రతిపక్ష పార్టీలో ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు, కార్యక్రమాలకు....తనవంతుగా సలహాలు సూచనలు చేస్తూ... తెలంగాణ ప్రాంత ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఉండాలి, కానీ తెలంగాణ సమాజం సిగ్గుపడేలా మాట్లాడం అనేది కేటీఆర్ యొక్క.. అనాలోచిత విధానానికి, అహంకారానికి నిదర్శనం పేర్కొన్నారు. కేటీఆర్ గారు తెలంగాణ ప్రాంత మొత్తం ఆడపడుచులతో పాటు, తన ఇంటి ఆడపడుచులను కూడా అవమానపరిచిన విధంగా మాట్లడడం చాలా బాధకరమని అని పోర్కొన్నరు. ఇప్పటికైనా కేటీఆర్ గారు తన ఆలోచనా విధానాన్ని మార్చుకొని, తను





చేసిన వాక్యాలను ఉపసమరించుకొని తెలంగాణ మహిళ సమాజానికి క్షమాపణలు చెప్పకపోతే, మహిళలందరం కలసి కేటీఆర్ గారి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కేటీఆర్ గారి మీద తెలంగాణ మొత్తం పోలీస్ స్టేషన్లు లోను మరియు మహిళ కమిషన్ కు కూడా పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సిద్ధిలా దశరథ్,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, మాజీ కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, ఎదుదొడ్ల సురేందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ సుధీర్ రెడ్డి మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు పద్మ, జిల్లెలగూడ జడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ గంగమ్మ, మాజీ వార్డ్ మెంబర్ కీసరి యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా అఫీషియల్ స్పొక్ పర్సన్ వరికుప్పల సుధాకర్, సోషల్ మీడియా ఇన్ఛార్జ్ సిద్ధిశ్వర్ చారి, 4 th వార్డ్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పైళ శేఖర్ రెడ్డి,మట్ట సత్యనారాయణ గౌడ్ 43 th కోళ పరుశురాం, కే సంతోష్ విజయ రెడ్డి, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,



తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

# ఆకునూరు బైపాస్ రోడ్డు మరమ్మతులు చేపట్టండి

-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుఅందె అశోక్
-వెంటనే మరమ్మతులు చేయిస్తామని ఎంపీఓ హామీ
-గుంతలు పూడ్చాలని పంచాయతీ కార్యదర్శికి ఎంపీఓ ఆదేశాలు జారి

**ప్రజా స్వేచ్ఛ చేర్యాల**
ఆకునూరు గ్రామంలో బైపాస్ మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపించాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల ఎంపీఓ మహబూబ్ అలీ కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. ఆకునూరు బీజేఆర్ చౌరస్తా, ముదిరాజ్ కాలనీ నుంచి ఆకునూర్ ఊరి చివర వరకు పూర్వం నుండి ఉన్న బైపాస్ మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసమై అరగజం లోతు గుంతలు ఏర్పడి అస్తవ్యస్తంగా





తయారైందని, ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీఓ మహబూబ్ అలీ పంచాయతీ కార్యదర్శి పులి బాలయ్య తో మాట్లాడి తాత్కాలికంగా మట్టి పోయించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. యుద్ధ ప్రాతిపదికన స్పందించిన ఎంపీఓ కు సీపీఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిద్ధిరాం భద్రయ్య, రాజు, మల్లేశం ఉన్నారు.

